ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.02.06.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నారు.
2. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ప్రభుత్వం ఒక దార్శనిక పత్రాన్ని సిద్ధం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.
3. ప్రతి ప్రాంతం ఇతరులతో సామరస్యంగా అభివృద్ధి చెందే 'ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్'ను నిర్మించడానికి సమిష్టి సంకల్పంతో ముందుకెళ్లాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు.
4. తెలంగాణ ప్రభుత్వం భూ పరిపాలన వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడానికి కృషి చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

---------------------

**FORMATION DAY**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున వేడుకలు జరిగాయి. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అన్ని రాజకీయ పార్టీల అగ్ర నాయకులు వేడుకలకు నాయకత్వం వహించారు. సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకకు జపాన్ కిటాక్యుషు నగరం మేయర్ కజుహిసా టకేయుచి నేతృత్వంలో ప్రతినిధి బృందం హాజరు కావడం ఈ సంవత్సరం ప్రత్యేకత. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా, రాబోయే పదేళ్లలో ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ప్రభుత్వం ఒక దార్శనిక

పత్రాన్ని సిద్ధం చేసిందని అన్నారు. తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరులకు రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 3 లక్షల కోట్ల రూపాయలకు పైగా ఒప్పందాలపై సంతకాలు జరిగాయని ముఖ్యమంత్రి అన్నారు. 30,000 ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామని, ORRకి అనుసంధానించే రేడియల్ రోడ్ల ప్రణాళికలతో పాటు, రీజినల్ రింగ్ రోడ్ (RRR) కూడా అమలవుతోందని వివరించారు.

**-------------బైట్ రేవంత్ రెడ్డి -----------**

రైతులకు ప్రభుత్వం నుంచి మద్దతు కొనసాగుతుందని పునరుద్ఘాటిస్తూ ముఖ్యమంత్రి.... 2 లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని, భూ వివాదాలను పరిష్కరించడానికి, స్పష్టమైన భూ యాజమాన్య రికార్డులను నిర్ధారించడానికి భూ భారతి-2025 చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చామని అన్నారు.

**-------------బైట్ రేవంత్ రెడ్డి -----------**

కాగా సాహిత్యానికి చేసిన కృషికి బహుభాషావేత్త, కవి నలిమెల భాస్కర్‌కు ఆయన కాళోజీ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన 9 మంది ప్రముఖ కవులు, కళాకారులకు కోటి రూపాయల నగదు పురస్కారాన్ని కూడా ఆయన అందజేశారు. మరికొందరికి మరణానంతరం ఈ అవార్డును కుటుంబ సభ్యులకు అందించారు. 19 మంది పోలీసు అధికారులు శౌర్య పురస్కారాలను, 11 మంది ప్రశంసాపూర్వక సేవా పతకాలను అందుకున్నారు.

**MSL**

-----------------------

**GOVERNOR**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో ఈ రోజు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. హైదరాబాద్ రాజ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ, వివిధ రంగాలలో రాష్ట్రం సాధించిన పురోగతిని ప్రశంసిస్తూ, ప్రతి ప్రాంతం ఇతరులతో సామరస్యంగా అభివృద్ధి చెందే 'ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్'ను నిర్మించడానికి సమిష్టి సంకల్పంతో ముందుకెళ్లాలని గవర్నర్ పిలుపునిచ్చారు. మెట్రో రైలు విస్తరణ, ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, ప్రాంతీయ రింగ్ రోడ్, కృత్రిమ మేధ నగరం వంటి పరివర్తనాత్మక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో తెలంగాణ ఈనాడు ఉన్నత స్థానంలో ఉందని ఆయన అన్నారు.

**---------- బైట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ---------**

హైకోర్టు, అధికార కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు, తెలంగాణ జాగృతి కార్యాలయాలలో కూడా ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాలు జరిగాయి.

**DESK**

**-------------------------**

**SRIDHAR BABU**

తెలంగాణ యువత ప్రజా పాలనకు నిజమైన రూపశిల్పులు అని ఐటీ పరిశ్రమల మంత్రి డి శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మంత్రి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించిందని అన్నారు. 3 లక్షల కోట్ల రూపాయల విలువైన పారిశ్రామిక పెట్టుబడుల ద్వారా, ఒక లక్ష ప్రైవేట్ రంగ ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. విద్యలో విప్లవాత్మక సంస్కరణలు జరుగుతున్నాయని, 25 ఎకరాల క్యాంపస్‌లలో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా మోడల్ స్కూల్స్ ప్రభుత్వం నిర్మిస్తోందని శ్రీధర్ బాబు చెప్పారు.

**--------- బైట్ శ్రీధర్ బాబు ----------**

**PTC/KNR**

------------------------

**మహబూబ్ నగర్ జిల్లా**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు... ముందుగా రోడ్లు భవనాలు అతిథి గృహం లో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద మంత్రి జూపల్లి కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.

**Byte: మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మహబూబ్ నగర్/పీటీసీ**

--------------

**సంగారెడ్డి జిల్లా**

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి లోని ఐబీ అతిథి గృహం వద్ద అమరుల స్తూపానికి నివాళులర్పించి, పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ ఆవిష్కరించారు.ఈ సందర్భంగామంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా సుదీర్ఘకాలం పాటు పోరాడి స్వరాష్ట్రం సాధించుకున్నామని మంత్రి చెప్పారు. ఈ 16 నెలల ఇందిరమ్మ పాలనలో రైతుల సంక్షేమానికి 50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని మంత్రి గుర్తు చేశారు.

**SANGAREDDY. PTC**

----------------------

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

నాణ్యమైన విత్తనాలను రైతన్నలకు అందించి వారికి నేస్తంగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం ఈ సందర్భంగా కొత్తగూడెం ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన 'నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం' అనే కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు వరి, పెసర విత్తనాలను అందించారు. క్షేత్రస్థాయిలో నాణ్యమైన విత్తనాలను రైతన్నలకు అందించి నేస్తంగా నిలవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని మంత్రి తెలిపారు.

**------------ బైట్ తుమ్మల నాగేశ్వరరావు ----------**

**PTC- B.KGM**

-----------------------------

**PONGULETI**

తెలంగాణ ప్రభుత్వం భూ పరిపాలన వ్యవస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రెవెన్యూ సమావేశాలపై జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వం తన సొంత ప్రయోజనాల కోసం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగం చేసిందని, రైతులను చట్టపరమైన చిక్కుల్లోకి నెట్టిందని ఆరోపించారు. భూ భారతి చట్టం అమలును మంత్రి వివరిస్తూ.. ఈ చర్య అట్టడుగు స్థాయిలో భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.

**PN**

----------------------

**పెద్దపల్లి జిల్లా**

తెలంగాణను దేశంలో అగ్ర స్థానంలో నిలిపేలా తెలంగాణ రైజింగ్-2047 విధానం రూపొందించి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ప్రభుత్వం ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 139 కోట్ల 40 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు.

**పెద్దపల్లి పీటీసీ**

------------------------

**WEATHER**

రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఎల్లో అప్రమత్తత ప్రకటించింది. కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**PN**

----------------------

**KCR**

కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీలపై విచారణ జరిపిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ముందు హాజరు కావడానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు వాయిదా కోరారు. జూన్ 5న హాజరు కావాల్సిన చంద్రశేఖర్ రావు జూన్ 11న హాజరు కాగలనని కమిషన్‌కు తెలియజేసినట్లు, ఈ అభ్యర్థనను కమిషన్ ఆమోదించిందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

**DESK**

------------------------

**COVID-UPDATE**

దేశవ్యాప్తంగా 3 వేల 960కి పైగా కోవిడ్-19 కేసులు నమోదయ్యాయి. కేరళలో అత్యధికంగా పద్నాలుగు వందల 35 కేసులు, మహారాష్ట్రలో 506 కేసులు, ఢిల్లీలో 483 కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

**NSD**

------------------------

**JEE ADVANCE RESULT**

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాన్పూర్ 2025 JEE అడ్వాన్స్‌డ్ ఫలితాలను ఈరోజు ప్రకటించింది. విద్యార్థులు తమ ఫలితాలను  - result25.jeeadv.ac.in. వెబ్ సైట్ లో తెలుసుకోవచ్చు.  JEE అడ్వాన్స్‌డ్ పరీక్షను ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ తదితర భాగస్వామ్య సాంకేతిక విద్యా సంస్థలలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశానికి నిర్వహిస్తారు.

**NSD**

----------------------



**FORMATION DAY:** Telangana State Formation Day is being celebrated on a grand scale across the State today. State Governor Jishnu Dev Varma, Chief Minister Revanth Reddy and top leaders of all political parties took lead in celebrations. Chief Minister hoisted the national flag at the main official event held at Parade Grounds in Hyderabad. The presence of a delegation from Japanese Kitakyushu city led by Mayor Kazuhisa Takeuchi has been one of the highlights this year. Addressing the people of the State, the Chief Minister said the government has prepared a vision document, Telangana Raising 2047 to make the

State a 3 trillion economy by that time and a trillion economy in the coming ten years. Chief Minister Revanth Reddy led the State in paying rich tributes to the martyrs who laid their lives in pursuit of separate Statehood for Telangana. Chief Minister said that the government had signed agreements worth over 3 lakh crore rupees since he assumed the office. He said the Bharat Future City would be developed on 30,000 acres and a Regional Ring Road (RRR) is underway, along with plans for radial roads connecting to the ORR. Reaffirming the government's support for farmers, he said that agricultural loans up to 2 lakh rupees were waived and also enacted the Bhu Bharati-2025 Act to resolve land disputes and ensure clear land ownership records. He conferred the Kaloji Award on polyglot and poet Nalimela Bhaskar for his contributions to literature. He also gave away one crore rupees cash award to 9 eminent poets and artists, who played key role in Telangana. In a few cases, the families have received the award posthumously. while 19 police officials received gallantry awards and 11others received Medal for their meritorious services. MSL 23(**2 SOUND BYTE)**

**PREZ,VP,PM:** President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar and Prime Minister Narendra Modi have extended their greetings to the people of Telangana on their Statehood Day. In a social media post, President Murmu wrote, the State has a rich cultural heritage and a vibrant modern ecosystem of economic and technological development. Vice President Dhankhar said that the state is known for its resilience and distinct cultural identity and has exemplified remarkable progress across various sectors. Prime Minister Narendra Modi said State is known for making innumerable contributions to National progress. NSD8



**SRIDHAR BABU:** IT and Industries Minister D Sridhar Babu today said the youth in Telangana were the true architects of people's governance. Participating

as a chief guest at Telangana Formation Day celebrations in Karimnagar, the minister said the State has provided 60,000 government jobs in its first year. Through industrial investments worth 3 lakh crore rupees, one lakh private-sector jobs are being created. A financial aid is being provided under Rajiv Abhaya Hastham for students preparing for civil services with an aim to transform Telangana into a trillion-dollar economy. He said revolutionary reforms in education were underway and Integrated Young India Model Schools were being constructed on 25-acre campuses. The vision document is a roadmap that will redefine the future of Telangana. PTC/KMN 11(**SOUND BYTE)**

**KISHAN REDDY:** Union Minister for Coal and Mines Kishan Reddy has said that the aspirations of people of Telangana have not been fulfilled during the last 10 years. He said that Telangana State, which came into existence with a surplus budget, today has debts of 10 lakh crore rupees. Kishan Reddywas speaking after unfurling the national flag at the State BJP office at Nampally in Hyderabad today on the occasion of Telangana Formation Day. He lamented that after formation of Telangana State, its funds were looted in the name of irrigation projects. The family of former Chief Minister Chandrasekhar Rao got jobs, but youth did not get jobs. MIDDAY 8

**GOVERNOR:** Telangana Governor Jishnu Dev Varma unfurled National Flag at the Raj Bhavan in Hyderabad on the occasion of state formation day today. Speaking on the occasion in Raj Bhavan, the Governor wished people of the State and the Telangana people living all over the world. Hailing the progress made by the State in various sectors, Governor called for collective resolve to build 'Ek Bharat, Shresht Bharat' where every region flourishes in harmony with others. He said Telangana, today, stands tall with transformative infrastructure projects such as metro rail expansion, Elevated Expressways and the Regional Ring Road, AI

city among others. The formation day was also celebrated in the High Court, the offices of the ruling Congress, BJP, BRS and Telangana Jagruti. DESK 10



**BRS-DAY:** The BRS marked the State Formation Day with grand celebrations across Telangana and abroad today. Party senior leaders, MLAs, MLCs, and activists gathered in large numbers at the party headquarters in Telangana Bhavan in Hyderabad. Opposition Leader in the Council S Madhusudhana Chari along with former Minister and senior MLA T Harish Rao hoisted the national flag, BRS flag and paid floral tributes to Telangana Thalli statue, Prof K Jayashankar, and Telangana martyrs. MIDDAY 6

**BANDI:** Union Minister of State for Home Bandi Sanjay Kumar unfurled the national flag at his office in Karimnagar to mark the day. He paid floral tributes to portrait of Dr B R Ambedkar.Earlier, the BJP leader stated in his message that Telangana state is result of aspiration of four crore people, their 60-year desire and their struggle for self-respect. Bandi Sanjay said Telangana state became a reality with the struggle of martyrs and the key role played by many great people like Sushma Swaraj. PTC/KMN 6

**COVID-UPDATE:** Over three thousand nine hundred sixty active cases of Covid-19 have been reported across the country. According to the Health and Family Welfare Ministry, the highest number of fourteen hundred 35 cases have been recorded in Kerala followed by 506 cases in Maharashtra and 483 cases in Delhi.NSD 3

**PONGULETI:** State Revenue Minister Ponguleti Srinivas Reddy stated that the Telangana government is reforming the land administration system to make it more accessible and people-centric. Speaking at a review meeting on Revenue Meetings,

The Minister said the previous government had misused the revenue system for its own interests, pushing farmers into legal tangles. Highlighting the implementation of the Bhu Bharati Act, Ponguleti said the initiative aims to resolve land issues at the grassroots level. From June 3 to 20, similar meetings are being held across the remaining mandals in the State, an official statement said. PN 8

**KCR;** Former chief minister Chandrashekar Rao has sought a postponement for appearing before the Justice PC Ghose commission of inquiry into the Kaleshwaram project barrages. Chandrashekar Rao, who was to appear on June 5, is learnt to have informed the commission that he would be able to do so on June 11, and that this request was accepted by the commission.," a BRS party leader said. DESK 5



**WEATHER:** Light to moderate rain or thunder showers very likely to occur at isolated places over Telangana. A yellow alert has been issued. Gusty winds very likely to occur at isolated places in the districts Karimnagar, Peddapalli, Jayashankar Bhupalapally, Warangal, Siddipet, Vikarabad, Sangareddy, Medak and Kamareddy of Telangana. PN 5

**JEE ADVANCED RESULT**: Indian Institute of Technology Kanpur has announced the JEE Advanced Result 2025 today. Students can access their results on the website- result25.jeeadv.ac.in. The JEE Advanced is for admission to undergraduate courses at Indian Institutes of Technology and other participating institutions of technical education. The first rank was secured by Rajit Gupta while the second rank was secured by Saksham Jindal. NSD 6

**HEADLINES**

1. Telangana State Formation Day is being celebrated on a grand scale across the State today.

2. Chief Minister Revanth Reddy says the government has prepared a vision document, Telangana Raising 2047 to make the State a 3 trillion economy.

3. Telangana Governor Jishnu Dev Varma calls for collective resolve to build 'Ek Bharat, Shresht Bharat' where every region flourishes in harmony with others.

4. State Revenue Minister Ponguleti Srinivas Reddy says Telangana government is reforming the land administration system to make it more accessible and people-centric.

**ORDER**

FORMATION DAY – GOVERNOR – PREZ,VP,PM – SRIDHAR BABU- JUPALLY -

**BREAK**

KISHAN REDDY – BANDI – PONGULETI – BRS DAY- – KCR – WEATHER - COVID UPDATE — JEE ADVANCE RESULTS – OTHER ITEMS IFANY...